క్లుప్తంగా

తక్కువ బడ్జెట్ సినిమాలకు ఆదరణ


మాట్లాడుతున్న సినీ నటుడు చిన్నా

కోనరావుపేట: తక్కువ బడ్జెట్‌తో తీసిన సినిమాలకు కూడా ప్రజల్లో ఆదరణ లభిస్తుందని ప్రముఖ సినీ నటుడు చిన్నా అన్నారు. మండలంలోని నాగారం కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగారం గుట్టతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగారం గుట్ట పరిసర ప్రాంతాలు షూటింగ్‌కు అనుకూలంగా ఉన్నాయని, త్వరలోనే ఈ ప్రాంతంలో ఓ సీరియల్ షూటింగ్ చేస్తామన్నారు. డైరెక్టర్లు అంజనేయులు, శ్రీకాంత్, సినీ ఆటోగ్రాఫర్ మాసం సతీశ్‌రెడ్డిని బొమ్మెన గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ తీగల రవీందర్‌గౌడ్, కిషన్‌రావు, ఎన్నారై ముదాం రమేశ్ తదితరులు సన్మానించారు.

రెడ్డి యూత్‌సంఘం అధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ రెడ్డి యూత్ సంఘం అధ్యక్షుడిగా నిమ్మ మహేందర్‌రెడ్డి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోల ప్రశాంత్‌రెడ్డి, కోశాధికారిగా మోతే మాధవరెడ్డి, రైటర్‌గా గోగూరి గోవర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వంగల లక్ష్మణ్‌రెడ్డి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, కోల సాయిరెడ్డి, మోతే వినోద్‌రెడ్డి, గోగూరి మహేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు సన్మానించారు.

సన్మానం

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన మర్యాల కార్తీక్, దప్పుల సుజాతను పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో 2005–06 పదో తరగతి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోయినపల్లి: జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు వేసిరెడ్డి మాధవరెడ్డిని మల్లాపూర్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో మల్లాపూర్ వాలీబాల్ టీం సభ్యులు ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న పత్తి వ్యాపారులు


మాట్లాడుతున్న శ్రీధర్

బోయినపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులు తక్కువ ధరకు పత్తి కొనుగోళ్లు చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం నీలోజిపల్లి గ్రామ రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. క్వింటాల్ పత్తికి రూ.7,500 మద్దతు ధర చెల్లించాలని కోరారు. పత్తి కొనుగోళ్లు చేసేందుకు సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు సింగిరెడ్డి శంకర్, ఎర్ర నాగరాజు, కడుదుల రవి, అవుల రాములు, అనుముల రవి, గుడేటి వెంకటరెడ్డి, అనుముల లింగయ్య తదితరులున్నారు.

సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడిగా వెంకటరమణ

ఎల్లారెడ్డిపేట: సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడిగా లద్దునూరి వెంకటరమణ ఎన్నికయ్యారు. ఎల్లారెడ్డిపేటకు చెందిన పూర్వవిద్యార్థులు 1995–96 బ్యాచ్ సహాయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయంతోపాటు బియ్యం వితరణ చేస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ఉపాధ్యక్షుడిగా దుబ్బాక సతీశ్, ప్రధాన కార్యదర్శిగా షాదుల్, కోశాధికారిగా సద్ది రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా సంతోష్‌గౌడ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో శనివారం రాత్రి ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్థానికంగా ఉన్న ప్రైవేట్ హాస్పిటల్‌లో కొప్పూరి మాధవ్ డయాలసిస్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌కు చెందిన యువకుడు మండల కేంద్రంలోని ఓ గదిలో అద్దెకుంటున్నాడు. శుక్రవారం రాత్రి పడుకొని శనివారం ఉదయం తలుపులు తీయకపోవడంతో పక్కనున్న వారికి అనుమానం వచ్చి తలుపులు పగులగొట్టి చూడడంతో మరణించి ఉన్నాడు. వెంటనే హాస్పిటల్ యాజమాన్యంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.


ముస్తాబాద్: కొండాపూర్‌లో పల్లకీ సేవ


తంగళ్లపల్లిలో శమీ పూజచేస్తున్న నాయకులు


ఎల్లారెడ్డిపేటలో దసరా వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

ఘనంగా దసరా వేడుకలు

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో శనివారం దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి ఆయా గ్రామాల ప్రజలు జమ్మిచెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులు తెంపి ఒకరికొకరు ఇచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతోపాటు వాహన పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించారు. పలు గ్రామాల్లో రావణ దహనం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రుద్రంగిలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ప్రభుత్వ విప ఆది శ్రీనివాస్ పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


కోనరావుపేట: కనగర్తిలో శమీపూజ చేస్తున్న గ్రామస్తులు


చందుర్తి : బండపల్లిలో రావణ దహనం


కోనరావుపేట: మామిడిపల్లి రామాలయంలో దసరా వేడుకలు


రుద్రంగిలో లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో రథోత్సవం


చందుర్తి : బండపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శమీ పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు


వేములవాడ : నాంపల్లిలో దసరా వేడుకల్లో గ్రామస్తులు


ఎల్లారెడ్డిపేటలో దసరా వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు


తంగళ్లపల్లి: బతుకమ్మ విజేతలకు బహుమతులు అందిస్తున్న నాయకులు


గంభీరావుపేట: జమ్మి ఆకు తెంపుతున్న గ్రామస్తులు


ముస్తాబాద్ ఠాణాలో ఆయుధ పూజలో పాల్గొన్న పోలీసులు

దుర్గామాత శోభాయాత్ర


బోయినపల్లి: దుర్గామాత శోభాయాత్ర


వేములవాడ: సంకెపల్లిలో..


ఎల్లారెడ్డిపేటలో ..


కోనరావుపేట: మహిళల నృత్యాలు


రుద్రంగిలో నృత్యం చేస్తున్న మహిళలు

కోనరావుపేట: మండలంలోని సుద్దాల, కనగర్తి, నిజామాబాద్, మామిడిపల్లి, బావుసాయిపేట, కోనరావుపేట, నిమ్మపల్లి, ధర్మారం, మల్కపేట గ్రామాల్లో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది రోజులు పూజలందుకున్న దుర్గామాతను గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలుగ్రామాల్లో దుర్గామాత నిమజ్జన వేడుకలను నిర్వహించారు. మున్నూరుకాపు సంఘంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని అలంపూర్ జోగులాంబ దేవి వారి తుంగభద్ర నదిలో నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు తరలించారు. దీక్షాపరుల నృత్యాలు చేయగా, చిన్నారుల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

బోయినపల్లి: మండలకేంద్రంలో దేవీ ఉత్సవ కమిటీ, యువమిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర చేపట్టారు. రామాలయం నుంచి బస్టాండ్ వరకు నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు.

రుద్రంగి: రుద్రంగిలో దర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కోలాటమాడారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. హిందూ వాహిని సమితి అధ్యక్షుడు గొడుగు హరికుమార్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి


మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్ల అర్బన్: అవినీతి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిల పక్షాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెవెన్యూ అధికారులు ఇష్టారీతిగా వ్యవహరించారన్నారు. అక్రమాలపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాగుల రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి వేణు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కనుకయ్య, బుస్స వేణు, శివరాజు, మనోజ్ కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తిపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో సెలూన్‌షాప్ నిర్వహిస్తున్న కోరుట్లపేటకు చెందిన మద్దికుంట బాలకిషన్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. బాలకిషన్ తన సెలూన్‌షాపులో పనిచేస్తుండగా ద్యాగరి అభిరామ్ ఆదివారం సాయంత్రం వచ్చి బూతులు తిట్టడంతోపాటు చంపుతానని బెదిరించాడు. బాలకిషన్ ఫిర్యాదుతో స దరు యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రూ.2.11లక్షలకు

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ శివారులోని ఓమూజాయ ఆశ్రమయంలో ఆదివారం జై దుర్గామాతాది ఆధిపత్య చక్రం వేలంపాట నిర్వహించారు. జైదుర్గామాతాది ఆధిపత్య చక్రాన్ని రూ.2.11లక్షలకు హైదరాబాద్‌లోని బోయినపల్లికి చెందిన భక్తులు వెంకటసుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ సొంతం చేసుకున్నారు. ప్రజ్ఞానంద స్వామీజీ, పరమోజీ త్రిగుణాత్మక సిద్ధ, భవసింగ్, నరహరి పాల్గొన్నారు.



చందుర్తి: మండలంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పరిధిలో ఉన్న మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంలో ఆర్‌అండ్‌బీ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అధికారి పేరు: శాంతయ్య, ఆర్‌అండ్‌డీఈ, ఫోన్ నంబర్ : నెం:9440818

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లిలో విలేజ్ డెవలప్‌మెంట్ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామీణ స్థాయి వాలీబాల్ పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆశవర్కర్లు, కారోబార్ క్రాంతి, దుర్గామాత టీమ్ సభ్యులను సన్మానించారు.


ఉత్తమ బతుకమ్మ పోటీలో గెలుపొందిన కామిడి రామ్‌రెడ్డి, లక్ష్మిలకు బహుమతులు అందజేశారు.


గంభీరావుపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


బోయినపల్లి: సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గంభీరావుపేట: మండలకేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది. ఒకరినొకరు పలుకరించుకుంటూ క్షేమ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి తమ గురువులకు ఘనంగా సన్మానించారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్ 2013–14 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బిల్ల ఆనందం, బిల్ల చంద్రమౌళి, యాద అంజయ్య, కృష్ణహరి, రాంప్రసాద్, శ్రీనివాస్, రమేశ్, ఆంజనేయులు తదితరులున్నారు.